నవతెలంగాణ
నల్లగొండ
1
ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

బేటీ బచావో.. బేటీ పడావో

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని చలకుర్తి అంగన్వాడీ కేంద్రంలో 2వ సెంటర్‌లో శనివారం అనుముల శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ అధికారి గంధం పద్మావతి అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ చలకుర్తి సెక్టారు సూపర్ వైజర్ గౌసియా బేగం అంగన్వాడీ టీచర్ ముఖ్య శాంతమ్మ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బాలల హక్కులు, ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడారు. బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098,100 ,181 ఉచిత టోల్ ఫ్రీ నంబరను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంపురం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పద్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నజీరుద్దిన్ శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని కేశ్యాతండా గ్రామంలో ఉన్నటువంటి సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాలలో శనివారం కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన శిరందాసు రవి, లలితల పెళ్లిరోజు సందర్భంగా పాఠశాలలో విద్యా ర్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో శిరందస్ సౌమ్య, సాయికుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు సురేష్, చంద్రయ్య, వెంకటమ్మ, కవిత, విక్టోరియా రాణి, సైదా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారిజాల వేణుగోపాల స్వామి కల్యాణం కమనీయం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశ
- భారీగా తరలి వచ్చిన భక్తులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని గోప్లాయిపల్లిలో గల శ్రీవారిజాలవేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక . బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీవారిజాల వేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామల కళ్యాణం కమనీయంగా సాగింది. వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఎదుర్కోలు అట్టహాసంగా నిర్వహించి అందంగా ముస్తాబు చేశారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కల్యాణ మండపంలో ఉత్సవ మూర్తులకు కల్యాణ తంతును వేద పండితులు మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల మధ్య అంగరంగవైభవంగా, కన్నుల పండువగా జరిపించారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన కళ్యాణ మహోత్సవంలోనకిరేకల్ శాశనసభ్యులు వేముల వీరేశం దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లకు భక్తులు ఇంటి నుండి తెచ్చిన తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కల్యాణ వేడుకను భక్తులు సౌలభ్యంగా తిలకించేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. భక్తులకు గుట్ట పై ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

గోపులాయిపల్లిలో గల శ్రీవారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నార్కట్పల్లి సీఐ కె నాగరాజు ఎస్సై అంకిరెడ్డి ఆధ్వర్యంలోభారీగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, నాయకులు ధార యాదయ్య యాట సైదులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

అరూరి నర్సింహకు నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మామ అరూరి నర్సింహ (100) మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తీవ్ర సంతాపం తెలిపారు.చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో శనివారం నర్సింహ మృతదేహంపై పూలమాలలేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల నర్సింహ గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మామ, అరూరి స్వామి తండ్రి కావటమే కాకుండా పార్టీ సానుభూతి పరుడిగా చాలా కాలం పనిచేశారన్నారు.మృతునికి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.నర్సింహ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు లడే రాములు, గ్రామ శాఖ కార్యదర్శి లడే శ్రీను,పేర్వారం రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవు ప్రకటించిన ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఈఓ, అనుమతి లేకుండానే కొంతమంది ప్రధానోపాధ్యాయులు పాఠశాలలకు సెలవును మంజూరు చేస్తున్నారని సెలవును మంజూరు చేసిన ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గొల్లగూడ లో ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం లోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారుల అనుమతి లేకుండా చెర్వుగ ట్టు జాతర పేరుతో తిప్పర్తి మండలం లోని జొన్నలగడ్డ గూడెం, మల్లేపల్లి వారి గూడెం,వడ్డెర గూడెం, వెంకట్రాదిగూడెం, రాయిని గూడెం ప్రభుత్వ పాఠశాల లలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పై అధికారుల అనుమతి లేకుండానే పాఠశాలకు సెలవు మంజూరు చేశారని తెలిపారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు.గత నెల 26 న జరిగిన జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో అక్కడ జిల్లా కలెక్టర్ పాఠశాలలకు సెలవులు ఇవ్వవద్దని పత్రిక ప్రకటనలు ఇచ్చారని, అయినా కూడా అడవి దేవులపల్లి మండలంలోని మొలకచర్ల , బాలెంపల్లి, చిట్యాల లో కొన్ని ప్రభుత్వ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్, మండల విద్యాశాఖ అధికారుల పర్మిషన్ తీసుకుని లోకల్ హాలిడే ఇచ్చామని చెప్పుతున్నారని తెలిపారు. విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులపై ప్రధానోపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, స్పందన, అశోక్ బాబు, కళ్యాణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అనుచితవ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కోట్ల నవీన్‌చంద్రారెడ్డిపై తగుచర్యలు తీసుకోవాలని శనివారం వన్‌టౌన్ సీఐ సత్యనారాయణకు12 వార్డు ఇన్‌చార్జి మామిడి కార్తీక్, కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు కత్తులకోటి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు , ప్రధాన కార్యదర్శి మంచికంటి సిద్ధు, ఎరుకొండ ప్రసాద్ చింతమళ్ళ గోపాల్ వినతిపత్రం అందజేశారు.నవీన్‌చంద్రారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

26న కలెక్టర్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం రైతులపై చేసిన కాల్పులను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా కలెక్టర్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశ సంపదను, సహజ వనరులను,ఆస్తులను ఆదానీ, అంబానీ లకు దోచిపె డుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వం, ఆరుకాలం రెక్కలను ముక్కలు చేసి కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతు వెన్నులో తూటాలు దించిన కాల్చి చంపుతున్నా మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు. 25 ఏండ్ల యువ రైతు శుభకరన్ సింగ్ మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, దేశ ప్రజలకు మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పాల్గొంటారన్నారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా నంద్యాల సైదులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

హోటల్లో వాసవి సాల్వెంట్స్‌లో అకౌంట్ మేనేజర్‌గా పని చేస్తున్న నంద్యాల సైదులుకు శిక్షణ ఇచ్చి ప్రముఖ మాస్టర్ ట్రైనర్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు , ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో సర్టిఫైడ్ ట్రైనర్‌గా నియామకపత్రాన్ని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శనివారం జిల్లాకేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో గురుకులాల్లో, ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహణకు, అవగాహన కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అవసరమైన వారు ఫోన్ నెంబర్ 9573092195 సంప్రదించాలని కోరారు.

'బాలలహక్కులపై అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ-మర్రిగూడ



బాలల హక్కుల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్ రావు అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాల, ఎరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి మాట్లాడారు. పాఠశాలలలో ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మౌలికసద పాయాలతో పాటు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని యాజమాన్యాలకు హెచ్చరించారు. బాలల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో ఎక్కడైన బాలల హక్కులకు భంగం కలిగితే స్పందించే చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు సంప్రదించాలని పేర్కొన్నారు. చిన్నారుల మానసిక,శారీరక ఎదుగుదలకు పోషకాలతో కూడిన ఆహారం ఎంత దోహదపడుతుందని,అంగన్వాడీ సెంటర్ల ద్వారా పోషకాహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని సరంపేట శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ,మెంబర్స్ లక్ష్మీకిరణ్, భాస్కర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి గణేష్, సీడీపీఓ లావణ్య కుమారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద, రాము, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చెరుకు శ్రీరామ్, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం శ్రీ రామలిం గేశ్వరస్వామి దేవా లయ ఆవరణలో ఆలయ చైర్మెన్‌గా ఉప్పల రమేష్, ధర్మకర్తలుగా బొప్పని యాదగిరి, కొండ వెంకన్న, కందాల ప్రవీణ రత్నారెడ్డి, సీహెచ్ చంద్రశేఖర్ చే దేవాదాయ శాఖ అధికారి లక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ దేవాలయాల అభివృద్ధి కోసం చేయూతనందించాలన్నారు. దేవాలయాలలో మానసిక ప్రశాంతత లభిస్తుం దన్నారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, కౌన్సిలర్లు గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీ వెంకన్న, చెవుగోని రజిత శ్రీను, కందాల భిక్షంరెడ్డి, బానోతు వెంకన్న, గద్దం లక్ష్మీనరసింహస్వామి, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాలవెంకన్న, యాస కరుణాకర్‌రెడ్డి, దేవాలయ మాజీ చైర్మెన్ ఉప్పల సంతోష్, వివిధ ఆలయాల చైర్మెన్లు, మాజీ చైర్మెన్లు గజ్జెల సూర్యప్రకాష్‌రావు, కోటగిరి శ్రీనివాస్, బోనగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గొర్రెల దొంగలు పట్టివేత,రిమాండ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలపరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో గల గ్రీన్‌సిటీ వెంచర్ పక్కన గల రేగట్టి భూపాల్‌రెడ్డి యొక్క గొర్రెల షెడ్స్ నుండి 110. గొర్రెల అపహరించిన దొంగలను స్థానిక పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి దొంగతనం చేదించారు. స్థానిక ఎస్సై నర్రా అంతిరెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 15. రోజు రాత్రి 12 గం? లకు యల్ల రెడ్డి గూడెం గ్రామ శివారులో గల గ్రీన్ సిటీ వెంచర్ ప్రక్కన గల రేగట్టి భూపాల్ రెడ్డి యొక్కగొర్రెల షెడ్స్ నుండి హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన దొంతుల పవన్ కళ్యాణ్ , అజీమ్ లు కలిసి రెండు డీసీఎం లలో(110) గొర్రెలను దొంగిలించుకుపోయి హైదరాబాద్‌లోని షరీఫ్‌నగర్ లో దాచి ఉంచగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గొర్రెల దొంగలను గుర్తించినట్లు పేర్కొన్నారు. నిందితులు ఎత్తుకెళ్లిన మొత్తం గొర్రెలు (110) విలువ ? లక్షలు గల వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి నిందితులను రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో స్వపరిపాలన

నవతెలంగాణ-చండూర్

కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా ముఖ్యమంత్రిగా,విద్యాశాఖ మంత్రిగా, మంత్రులు, ఎమ్మెల్యే అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను అద్వితీయంగా నిర్వహించారు. ముఖ్యంగా చండూరు పట్టణంలో కాన్వాయ్‌తో ముఖ్యమంత్రి పర్యటించి రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ, మహాత్మాగాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముఖ్యమంత్రిగా పలు విషయాలపై మాట్లాడారు.ప్రజల స్పందన సైతం కొనసాగింది.ప్రజలు విపక్షలు పలు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా కె. ప్రవలిక, ఉప ముఖ్యమంత్రిగా పి. రోహిణి, మంత్రులుగా అంజలి,రహీం మునిస్సా,పావని, గవర్నర్ గా కె.అశ్విని, డిఈఓ గా యస్. నందిని, పాఠశాల డైరెక్టర్ గా, పల్లవి శ్రీ, ప్రిన్సిపాల్ గా స్నేహితా,తమ పాత్రలను అద్భుతంగా పోషించారు.అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ తమ అనుభవాలను భవిష్యత్తు లక్ష్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ జి. చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ యస్ కె మహబూబ్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ మేల్కి రాజు,ఇంఛార్జిలు స్వప్న ,సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్‌కు మూడేండ్ల జైలుశిక్ష

నవతెలంగాణ-నల్లగొండటౌన్

గతేడాది ఏప్రిల్ 21న సాయంత్రం సమయంలో జిల్లాకేంద్రంలోని శివశంకర్ పెట్రోల్‌బంకు పక్కన ఎండు గంజాయి అమ్ముతున్నారని నమ్మకమైన సమాచారంతో ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారులు, స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారి సిబ్బంది అసిస్టెంట్ ఎక్సైజ్ సమక్షంలో దాడులు నిర్వహించి నందము సురేష్ తూర్పుగోదావరి జిల్లా వ్యక్తి వద్ద ఒక కేజీ 950 గ్రాముల ఎండు గంజాయి స్వాధినపరుచుకున్నారు. నిందితుడిని విచారించగా విశాఖపట్నం నుండి కేజీ గంజాయి 2500 రూపాయలకు తీసుకొని నల్లగొండలో 10 వేలకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు.అలాగే అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి ఎన్డీపీఎస్ ఆక్ట్ 1985 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. దీని విచారణ శుక్రవారం జరుగగా న్యాయమూర్తి తిరుపతి నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష అలాగే 20 వేల జరిమానా విధించారు. ఈ కేసులో పాల్గొన్న అధికారులు వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, రోజాకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం మత్తు రహిత రాష్ట్రంగా చేయాలని కఠినంగా వ్యవహరిస్తూ మత్తు పదార్థాలు అమ్మే వారి మీద, సరఫరా చేసే వారి మీద నిఘా ఉంచుతుందన్నారు.అలాగే మత్తు పదార్థాలు మీ చుట్టూ పక్కల ఎవరైనా అమ్మినా,వాడినా వారి వివరాలు మాకు తెలపాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఏదైనా సమాచారం తెలిస్తే.. మీరు సంప్రదించాల్సిన వారు డిప్యూటీ కమిషనర్ నల్లగొండ: 8712658935 జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి: 8712658937 సంప్రదించాలని కోరారు.

సమ్మక్క, సారక్క జాతరకు భారీగా భక్తులు

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని పొట్టిచెలిమ వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న, సమ్మక్క సారక్క జాతరకు శనివారం భారీగా భక్తులు వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణం భక్తులతో నిండి పోయింది. ఈ జాతరకు నల్గొండ, గుంటూరు, పల్నాడు జిల్లాలనుంచి భక్తులు అధికసంఖ్యలో భక్తులు వస్తున్నారు. కానీ అక్కడికొచ్చే భక్తులకు అటవీ శాఖధికారులు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, కనీసం త్రాగునీటిని కూడా రాకుండా, కరెంటు, వాటర్ పైపు లైన్ లేకుండా చేశారని ఆలయం చైర్మెన్ గుంజ అంజమ్మ ఆరోపించారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించిన భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలుగ కుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాతరను ఆర్గనైజర్ గుంజా కృష్ణం రాజు, దేవాలయం అధ్యక్షులు నాగపురి లక్ష్మి రామస్వామి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ నాగపురి వెంకట పతి,కమిటీ సభ్యులు వెంకట్ పతిరాజు, సాయి, సంభశివ, ప్రియ దర్శిని, విజయ, లహరి, నమిత, మహా లక్ష్మి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సావాలు జరుగుతున్నాయి.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పచ్చదనం పరిశుభ్రత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీలోని సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-2,3, 4,యూనివర్సిటీ పరిధిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మూడు యూనిట్ల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి.సుధాకర్, డాక్టర్ పి.శ్రీను, బి.వీరస్వామి , వాలంటీర్లు పాల్గొని విశ్వవిద్యాలయ ఆవరణను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల పాల్గొని అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం చింతపల్లి తాసిల్దార్ కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నక్కల గండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా, అన్ని రాష్ట్రాలను అభివృద్ధి పతంలో నడిపిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, తాసిల్దార్ శంషాద్దీన్, ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తాసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, ముచ్చర్ల యాదగిరి,కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి. శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య గౌడ్,హరి నాయక్,లింగంపల్లి వెంకటయ్య, సలీమ్, జంజీర్, శ్రీను, జంగయ్య, నర్సింహ రెడ్డి, వెంకటయ్య, అంజిరేకులగోవర్ధన్, జగదీష్, రవి, తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్, కురుమేడు మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు రాచకొండ నరేంద్ర ప్రసాద్, ఈడమోని శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, కొరివి యాదగిరి,మర్రు మీనా రావు,కల్లు శ్రీను, రాములు, గునమోని కొండల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నకిరేకల్‌లో మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 25న పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగాజాబ్‌మేళాను నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శనివారం జాబ్ మేళ నిర్వహించే హై స్కూల్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా జాబ్‌మేళా నిర్వహించి యువతకు ఉపాధి కల్పిస్తానని పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మేళాకు వచ్చే అభ్యర్థులు తమ వెంట ధ్రువపత్రాలను తీసుకొచ్చుకోవాలని సూచించారు.ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. సుమారుగా 60 పైచిలుకు కంపెనీలు ఇందులో పాల్గొంటాయన్నారు. అర్హులైన వారికి వెంటనే జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బచుపల్లి గంగాధర్‌రావు, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్‌రెడ్డి, సుంకరబోయిన నరసింహ, గుణగంటి రాజు, యాసారపు వెంకన్న చెవుగోని శ్రీను పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని సరంపేట శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవాన్ని తిలకించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన ఎమ్మెల్యేను ఆలయఅర్చకులు మారేపల్లి నరసింహచార్యులు, వెంకటాచార్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్, మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్,ఎన్నమనేని రవీందర్రావు, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య,మాజీ సర్పంచ్ నరసింహ,జమ్మల వెంకటేష్,బేత వెంకటేష్‌యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూడవ వార్షికోత్సవ వేడుకలను శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను, జబర్దస్త్ కళాకారులచే హాస్య రూపక నాటకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ పాఠశాలల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, తహసిల్దార్ గుగులోతు దేవాసింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణకుమారి, పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, కత్తి రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, శీలం జగన్ మోహన్ రెడ్డి, ఏ రెడ్ల నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, గజ్జల శివారెడ్డి, మెగావత్ రవి నాయక్, పోగుల దివ్య రెడ్డి, కోరే యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నోముల హైస్కూల్‌లో స్వపరిపాలన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రిగా టి.సంపత్‌కుమార్, విద్యా శాఖ మంత్రిగా బి.అక్షయ, జిల్లా పరిషత్ చైర్మెన్‌గా చరణ్, ఎమ్మెల్యేగా సీహెచ్.భరత్, కలెక్టర్‌గా ఎం.కీర్తన, జాయింట్ కలెక్టర్‌గా షేక్‌మిస్బా, డీఈవోగా షేక్ జాస్మిన్, ప్రధానోపాధ్యాయురాలుగా జె.అనూష , ఇతర విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సుందరి, ఉపాధ్యాయులు ఎం.కవిత, పి.జ్యోతి, ఎన్.లక్ష్మి, పద్మ, వెంకటయ్య, బి.వెంకటయ్య, కృష్ణ, చిన్న యాదగిరి, విద్యాసాగర్‌రెడ్డి, గోపీనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని చైతన్య నగర్‌లో ఉన్న శిష్య పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులు ప్రజాప్రతినిధుల పాత్రలో పోషించి అలరించారు. విద్య శాఖ మంత్రిగా సుహానా, ఆర్డిడిగా నిహారిక కలెక్టర్గా శ్రీవిద్య డిఇఓ నవ్య ఎంఈఓ గా వైష్ణవి ప్రిన్సిపాల్ గా శివకుమార్ కరస్పాండెంట్గా హర్షిత డైరెక్టర్ గా అభిలాష రెడ్డి అకౌంటెంట్గా నేహా శ్రీ ఇన్చార్జిలుగా అవినాష్, నిక్షిత వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆలుగుబల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | ఫిబ్రవరి 25. 2024 | www.navatelangana.com

'విద్యాభారతి' స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు హైస్కూల్ కరెస్పాండెంట్ నంద్యాల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వాతి లు తెలిపారు.శనివారం స్థానిక పాఠశాల లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీయుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రపతిగా యు.వినయ్, ప్రధాన మంత్రిగా దినేష్, ముఖ్యమంత్రిగా వంశీ, ఐటీ శాఖ మంత్రిగా జయరాజ్, హెూంశాఖ మంత్రి గా వై, వేణు, కలెక్టర్ గా సమీనా, ఎంపీగా అఖిల, 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, నాన్ టీచింగ్ సిబ్బంది గా 20 మంది వ్యవహరించారని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవ, పి,వెంకన్న, సాగర్, సత్యనారాయణ, ఆయుబ్, సోమయ్య, రమేష్, వాసు, ఉపాధ్యాయుని లు జ్యోతి, స్వాతి, నాగలక్ష్మి, బేబీ,అమ్రీన్, శిరీష, తదితరులు పాల్గొన్నారు..

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే క్రైస్తవుల సమాధుల కోసం రూ.50 లక్షలు మంజూరు చేసినందుకు మంత్రి ఉత్తమకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ దేవ సహాయం మేడిపాల్ పెద్దపంగు అమౌంట్ ,రవికాంత్, ధన్‌పాల్,మంద ఇసాక్ ,కుర్రి ఆశీర్వాదం, రాజారావు, కాంగ్రెస్ నాయకులు పోతుల జ్ఞానయ్య, ముషం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



'తరగతిగదిలోని విద్యార్థి భవిష్యత్'

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదని, ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్ తరగతిగదిలోనే నిర్మించబడుతుందని గుడితండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోసుల వెంకన్న అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ మేరకు విద్యార్థులు ఇష్టపడి పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కలెక్టర్‌గా జీ.తూనిగ,డీఈఓగా జీ.రూప,ఎంఈఓగా జి.తులసి,ప్రధానోపాధ్యాయులుగా జి.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులుగా జి.మోనిత,జి. లాస్య, జి. సుశాంత్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు గన్న ప్రసాద్,అంగన్వాడీ టీచర్ గుగులోతు రజిత,గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.



'తాగునీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలి'

నవతెలుగాణ-మఠంపల్లి

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొనిమంచినీటి ఎద్దడికి చర్యలు చేపట్టాలని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్‌లు అన్నారు.శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు.ఈఏడాది తీవ్రమైనఎండలు ఉండబోతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారని,వాటిని దృష్టిలో పెట్టుకొని తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.అదేవిధంగా రైతులు సాగర్ ఎడమకాల్వకింద వేలాదిఎకరాల్లో వరిపంటలు సాగుచేశాని నీరులేక ఎండిపోతున్నాయని,ఒక్క తడి అందేలా నీటిని విడుదల చేయాలన్నారు. ఈసమావేశంలో సీనియర్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రస్‌మియా, పొడిచెట్టి రాము, కంటూ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మకూర్ పూర్వ విద్యార్థుల సేవా సమితి 10వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు గత 10ఏళ్ల గా పూర్వ విద్యార్థుల సేవా సమితి పేరిట మండలంలోని గ్రామాల్లో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు న్యాయ సలహాలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్టడీ మెటీరియల్ లాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టారు. ప్రముఖవైద్యులు కొప్పుల రంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ సేవా సమితి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు.దాతలు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలోని ఒక కమ్యునిటీ హాల్ ,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారు. గ్రామస్తులు విద్యార్థుల కోసం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. పూర్వవిద్యార్థుల సేవా సమితి కార్యక్రమాలు చేపట్టి పదేండ్లు గడుస్తున్న సందర్భంగా దశమ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆదివారం నిర్వహించనున్నారు.భవిష్యత్‌లో పూర్వ విద్యార్థుల సేవాసమితి ఆధ్వర్యంలో మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రణాళిక చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆత్మకూరు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రజా సంక్షేమకార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు.

నీతికి మారుపేరు కనపర్తి ఈదయ్య

నవతెలంగాణ-చిలుకూరు

ఉద్యోగరీత్యా నీతి, నిజాయితీగా పనిచేయడంలో ఎంపీడీవో కనపర్తి ఈదయ్య దిట్ట అని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐదేండ్లుగా ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు.వీధి నిర్వహణలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఎటువంటి ఆటంకం లేకుండా మండల అభివృద్ధిని ముందుకు తీసుకుపోవడంలో నీతి, నిజాయతీగా పనిచేశారన్నారు.అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయంగా ఉంటూ ప్రలోభాలకు తావు లేకుండా పనులు చేసుకుంటూ వెళ్లారన్నారు.అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, తహసీల్దార్ ధ్రువకుమార్, కొత్త ఎంపీడీఓ గిరిబాబు, గన్నా చంద్రశేఖర్,వైస్ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు .మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.మౌలానా, కస్తూరి సైదులు, అలసకాని జనార్దన్, బెజవాడ వెంకటేశ్వర్లు,మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-చివ్వెంల

శ్రీశ్రీశ్రీ అలివేలి మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు.బండమీది చందుపట్ల గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామికి శతఘటభిషేకం నిర్వహించారు.అగ్ని ప్రతిష్ఠహోమం, గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విచ్చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు.భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ ముద్దా వెంకన్న, గాయం చంద్రశేఖర్‌రెడ్డి, శంకరమద్ది రాకేష్‌రెడ్డి, పొనుగోటి కొండల్‌రావు, రమేష్‌రావు, హరికృష్ణ, చింతమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్ననాయక్,వెన్న మధుకర్‌రెడ్డి,కొండపల్లి దిలీప్‌రెడ్డి, ఎలిమినేటి అభినయ్ పాల్గొన్నారు.

ప్రధాని మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఢిల్లీలో రైతులపై కాల్పులు జరిపిన నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు తెలిపారు. శనివారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు సామా నర్సిరెడ్డి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న , పిడిఎస్యు నాయకులు పుల్లూరి సింహాద్రి, ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటే మురళి, అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు హరి ప్రసాద్, సైదులు, శేఖర్, వెంకన్న ,లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చీదేళ్లలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా శనివారం ప్రారంభమై 29 వరకు వైభవంగా నిర్వహించనున్న జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున సుందరంగా అలంకరించిన దేవతామూర్తుల విగ్రహాలను గ్రామంలోని తంగళ్ళపల్లి పాండయ్య ఇంటిలో అలంకరణ అనంతరం గ్రామ పురవీధులలో భాజాభజంత్రీలు, కోలాటాలు, చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించారు.ఆ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతారెడ్డి, దేవాలయ అర్చకులు బాదరబోయిన గోపయ్య, బిజిగ గోపి, దేశగాని రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-తుంగతుర్తి

సూర్యాపేట కోర్టులలో కొత్తగా మంజూరైన రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులను ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే కు శనివారం తుంగతుర్తి బార్ అసోసియేషన్ తరపున లిఖితపూర్వకంగా కోర్టు సమస్యలపై వినతులను సమర్పించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు భవనం కోసం స్థలం నిర్మాణం జరిగిన నేటికీ భవన నిర్మాణం కాలేదని తుంగతుర్తికి రెగ్యులర్ జడ్జిని నియమించాలని,కోర్టులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. తుంగతుర్తిలో కోర్టు ఏర్పడి పది సంవత్సరాలు అయినప్పటికీ తుంగతుర్తి కోర్టుకు కేటాయించబడిన ఏ జడ్జి కూడా ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు పనిచేయడం లేదన్నారు. సౌకర్యాలు లేవనే సాకుతో ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్నారని దీంతో కక్షదారులు. న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాము లిఖితపూర్వకంగా రాసి వినతిలు సమర్పించినట్లు తెలిపారు.అంతేకాక కోర్టు భవన నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి సత్వరమే భవన నిర్మాణం చేయాలని పాము కోరినట్లు తెలిపినట్లు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు..



మంచినీటి ఎద్దడిని నివారణ చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఈ సవంత్సరంలో తీవ్రమైన ఎండలు ఉండబోతున్నాయని, సంబంధిత అధికారులే ముందస్తు హెచ్చిరికలు చేస్తున్నారని కానీ నీటిఎద్దడికి తీసుకుంటున్న చర్యలు ఏంటో ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు.ఇటీవలజరిగిన అసెంబ్లీ సమావేశాలలో కరువు కాటకాలు,నీటి ఎద్దడికి ప్రత్యేకనిధులు కేటాయించక పోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండలంలో ఇప్పటికే కొన్ని గిరిజనప్రాంతాల్లో మంచినీళ్ళ కోసం వ్యవసాయబోరు, బావులు దగ్గర నీళ్ళ కోసం ప్రజలు బారులు తీస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్‌భగీరథ కోసం వేల కోట్ల రూపాయలు కేటాయించారని, దానిపై వందలాది మంది కార్మికులు పని చేస్తున్నపటికి మిర్యాలగూడెం అవంతిపురం ప్రాంతంలో నిత్యం పైపుల లీకేజీల వల్ల నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.దీంతో రోజుల తరబడి మరమత్తులు నోచుకోక పోవడంతో మున్సిపాలిటీలో ఉన్న స్లమ్ ఏరియాలో పేద వర్గాలు తీవ్రమైన నీటి ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో నిత్యం మంచి నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. అదేవిధంగా దోసపాడు, మోతే మండలం నుండి వచ్చే మిషన్ భగీరథ నీటి సరఫరాకు నీటి నిల్వలు లేక పోవడం వల్ల మోతే మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా చాలా కాలం నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొ ంటున్నారని తెలిపారు. కలెక్టర్ నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయమార్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యార్థినులు సానుకూలదృకృథం అలవాటు చేసుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థినులు సానుకూల దృకృథం అలవాటు చేసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మోటివేషనల్ స్పీకర్ తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై అవగాహన కల్పించారు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని పరీక్షల పట్ల భయం ఆందోళన విడనాడాలన్నారు లక్ష్యసాధనతో నిరంతరం కృషి చేసినట్లయితే విజయం సొంతం అవుతుందన్నారు.అలసత్వం వీడనాడాలన్నారు.ఒక ప్రణాళిక ప్రకారం చదువు సాగించినట్లయితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు.విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎస్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా మాట్లాడుతూ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు శకుంతలరెడ్డి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

- 28 నుండి ఇంటర్‌పరీక్షలు
- మండలకేంద్రంలో రెండుకేంద్రాలలో కలిపి 890 మంది విద్యార్థులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 28 నుండి జరగనున్న ఇంటర్ పరీక్షల సెట్- ఎ,సెట్-బి ప్రశ్నాపత్రాలు శనివారం నియోజకవర్గ కేంద్రంలోని తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరాయి.ఈ పరీక్షలకు జనరల్ ఇంటర్ ప్రథమ సంవత్సరం 392 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 361 మంది విద్యార్థులు,జనరల్ ఇంటర్ నుండి మొత్తం753 మంది విద్యార్థులు,అలాగే ఒకేషనల్ ప్రథమ సంవత్సరం 74,ద్వితీయ సంవత్సరం 63 మంది మొత్తం ఒకేషనల్ నుండి 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఒకేషనల్ జనరల్ కలిపి మొత్తం 890 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలకేంద్రంలో 1. ప్రభుత్వ జూనియర్ కళాశాల,2. గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రభాకర్ రెడ్డి, నీలారాణి,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా శ్రీనివాస్, నరేందర్‌లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బింగి వెంకటేశ్వర్లు, సలీం, గణేష్, తోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...

నేరేడుచర్ల : ఈనెల 28 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు ఇంటర్ ప్రశ్నా పత్రాలను అధికారులు కట్టుదిట్టమైన భద్రతా నడుమ తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల,డీఈసీ సభ్యులు లక్ష్మయ్య మండలానికి సంబంధించి ప్యాక్ చేసిన ప్రశ్నాపత్రాలను పరిశీలించి, పోలీసుల ఆధ్వర్యంలో ప్రశ్న పత్రాలను ట్రంక్ పెట్టెలలో పోలీస్‌స్టేషన్ లాకర్లలో భద్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్ష ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా భద్రపరిచామన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన భద్రతతో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ మాధవి,డిపార్ట్మెంట్ ఆఫీసర్ వీరయ్య,సూర్యాపేట జిల్లా జూనియర్ కాలేజీలెక్చరర్,రూట్ ఆఫీసర్ డా.సతీష్,ఉపేందర్,శ్రీను పోలీసులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...

తిరుమలగిరి :తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజ్, తిరుమల సహకార జూనియర్ కాలేజ్ లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 256 మంది , ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 248 మంది విద్యార్థులు కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 194 మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 192 మంది హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రాలు తేదీ 24-02-2024న స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయని కస్టోడియన్, చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు వేముల బాలరాజు, సీహెచ్ లింగం, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ రమేష్, అశోక్, హయగ్రీవమూర్తి,సుధాకర్, భిక్షం కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

తమది రైతు ప్రభుత్వం

నవతెలంగాణ-చివ్వెంల

రైతుల మేలుకోరేదే కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి గురువయ్య, దొనకొండ వీరయ్య అన్నారు. శనివారం గుంజలూరు గ్రామంలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు.నిత్యం ఓవర్ లోడ్ తో పదేపదే ట్రాన్స్పార్మర్ రిపేర్ అవుతుండడంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేణారెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించడం పట్ల నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పుల్లయ్య, వెంకన్న, గురువయ్య, వెంకన్న, కనకయ్య, అనిల్, సంజీవ, దుర్గయ్య, అంజయ్య, రమేష్, కోటయ్య, లక్ష్మయ్య, భిక్షం, నాగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





అక్షర వ్యవసాయంలో పినాకిల్ విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా శనివారం విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అక్షరాలు నేర్పడం అంటే పలకబలపమే కాదు బొమ్మలు, నాట్యం ద్వారా బోధన చేశారు. మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం, రెండవది వారికి నేర్పించడం. మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా వారికి సమర్థవంతంగా నేర్పించడం అని జిజ్ఞాస కలిగించారు. అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ రాజకీయాలు అంటే ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని, అవి సమాజంలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని, విద్యా సంస్థలు కేవలం విజ్ఞానాన్ని అందించే కేంద్రాలు కాదన్నారు. అవి బహిరంగ చర్చ, విమర్శ, భావాలపై పోటీ పడే కేంద్రాలుగా ఉండాలన్నారు.అధికారులు పాలనలో సుపరిపాలనను ప్రజలకు అందించడం కోసం, అట్టడుగున ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం తగిన తోడ్పాటును అందించాలని, పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి మరియు అవినీతిని నిరోధించడానికి కృషి చేయాలన్నారు.దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని, సమాజ హితానికి పనికి వచ్చే విద్యార్థులను తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అన్నారు.అక్షరాల వ్యవసాయంలో (ఒక్కరోజు ఉపాధ్యాయులు) పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రపంచ ప్రింటర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో అచ్చు యంత్రం కనుగొన్న జాన్ గూటెన్ బెర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సుంకు శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు సూరపరెడ్డి. చంద్రారెడ్డి,మైలారి శెట్టి. రమేష్,దాసరి. శ్రీనివాస్,మాడూరి. వెంకటేశ్వరరావు,జీవన్, బొడ్డు. గోపాల్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తరేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు సాధ్యమైనంత త్వరలో చర్యలు చేపట్టాలని సీపీఐఎం మండల కార్యదర్శి పోసనబోయినహుస్సేన్ తెలిపారు.శనివారం ఆయన అమరవీరుల స్మారకభవనంలో విలేకర్లతో మాట్లాడారు.పదేండ్లుగా రేషన్ కార్డు అందకపోవడంతో ఉచిత వైద్యం, విద్య ప్రభుత్వ సంక్షేమపథకాలు, అర్హత కలిగిన ఎన్నో కుటుంబాలు దూరమయ్యాయని తెలిపారు. కుటుంబాల సంఖ్య పెరుగుతున్న స్థాయిలో ఆహారభద్రత కార్డులు జారి కాలేదన్నారు. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారంతా ఏండ్ల తరబడి ఆశగా ఎదురు చూస్తున్నారు.ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందలేక ఆర్థికంగా నలిగిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెబుతూనే రేషన్ కార్డు ఉంటేనే ఈ పథకాలకు అర్హులుగా గుర్తిస్తుంది. కాబట్టి ఈ సమస్యకు కొత్త సర్కార్ పరిష్కారం చూపాలని కోరారు.మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, పిన్నపరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు మార్చి 2 వరకు పొడిగించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు శనివారం ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతిలో 100 సీట్లకు,మరియు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు http://telangana.cgg.gov.in వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవచ్చుని సూచించారు. పరీక్ష ఫీజుగా జనరల్ విద్యార్థులు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు,ఈడబ్ల్యూస్ విద్యార్థులు రూ. 125 ఫీజుగా చెల్లించాలన్నారు. ప్రవేశాల షెడ్యూల్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు 02/03/2024 వరకు ఉంటుందన్నారు. దీనికి హాల్టికెట్లు డౌన్లోడ్ 01/04/2024,న చేసుకోవాలని, పరీక్ష తేదీ 07/04/2024 ఉంటుందన్నారు. పరీక్ష సమయం ఆరో తరగతికి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, ఏడు నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు పరీక్ష సమయం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు గమనించాలని సూచించారు.

విద్యార్థులు శాస్త్రీయదృకృథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు శాస్త్రీయ దృకృథాన్ని అలవర్చుకోవాలని మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని తేజ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాలలో భాగంగా ఒక సెమినార్ నిర్వహించారు.దీనిలో రాష్ట్ర మానవ వికాస వేదిక అధ్యక్షులు సాంబశివరావు పాల్గొన్నారు. వారు పిల్లలకు చక్కటి సందేశం ఇస్తు, శాస్త్రీయ దృకృథం అలవర్చుకోవాలన్నారు.అనంతరం పిల్లలు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాల్,అధ్యాపకులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆర్తి కేశవులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండల పరిధిలోని దుపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్తి కేశవులు శుక్రవారం నియమితులయ్యారు.మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి అనుచరునిగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావుకు సలహాదారునిగా కాంగ్రెస్‌కు ఎన్నో సేవలు అందించిన ఆర్తి కేశవులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులవడంతో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతు కూలీలు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

మార్కెట్ చైర్మెన్ పదవి కేటాయించాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ ఉద్యమకారుడు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన తూర్పింటి రవికి చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ పదవి కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శనివారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్ రిజర్వ్ అవడంతో మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమంలో కేసులను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమం కోసం పాటుపడిన వ్యక్తి తూర్పింటి రవికి చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి, జింద్రు అంజిరెడ్డి, బోయ యాదయ్య, ఈశ్వర్ గౌడ్ లు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

ప్రశాంతవాతావరణంలో ఇంటర్ పరీక్షలు

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లాలో ఈనెల 28 నుండి వచ్చే మార్చి 16వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పరీక్షా కేంద్రాల ద్వారా మెదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 12,559 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఉదయం 9 తరువాత విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించబడరని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, 30 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరి సమన్వయ సహకారంతో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

మార్చి 14 వరకు పట్టభద్రుల ఓటు నమోదు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి వచ్చే మార్చి 14 వరకు అర్హులైన వారు తమ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే కోరారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ఈ రోజు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని, చేర్పులు, తొలగింపులకు వచ్చే నెల 14 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మార్చి 29న దరఖాస్తుల పరిష్కరణ చేయడం జరుగుతుందని, తుది ఓటర్ల జాబితా వచ్చే ఏప్రిల్ 4వ తేదీన ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 6వ తేదీ వరకు చేర్పులు, తొలగింపులు సంబంధించి 36,246 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 31,778 దరఖాస్తులు ఆమోదింపబడ్డాయని, 4468 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 19,524 మంది పురుషులు, 12,254 మంది మహిళలు



కలిపి మొత్తం 31,778 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాలో భువనగిరి డివిజన్లో 22 పోలింగ్ కేంద్రాలు, చౌటుప్పల్ డివిజన్లో 15 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు అయ్యేందుకు అవగాహన కలిగించాలని కోరారు. ఓటరు నమోదు దరఖాస్తుల కోసం, తొలగింపుల కొరకు తహశీలుదార్ల కార్యాలయాలలో దరఖాస్తులు ఇవ్వవచ్చునని, లేదా ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ http://ceotserms2. telangana. gov.in/mlc/form18.aspx లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు నమోదు కోసం తేది 01-11-2023 నాటికి మూడు సంవత్సరాలు ముందుగా డిగ్రీ పూర్తి అయి ఉండాలని, ఓటు నమోదు కోసం ఎపిక్ కార్డు తప్పనిసరి అని, ఎపిక్ కార్డు ఉంటేనే ఓటు నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఎపిక్ కార్డు ఏ నియోజకవర్గానికి సంబంధించి ఉంటే అదే నియోజక వర్గంలో ఓటు నమోదు చేసుకోవాలని, ఎపిక్ కార్డు వెంట ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ జీరాక్సు జత చేయాలని తెలిపారు. ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను బూత్ లెవల్ సూపర్వైజరు, డిజిగ్నేటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని వారికి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి ఉడుత భాస్కర్, రత్నాపురం బలరాం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి రవీందర్ రెడ్డి, సిపిఐఎం పార్టీ నుండి బట్టుపల్లి అనురాధ, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ సురేష్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి బూత్ లెవల్ అధికారులకు సూచించారు. ఆలేరు పట్టణంలో శనివారం తహశీల్దారు కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో సమావేశమై 6,7,8 దరఖాస్తులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారినుద్దేశించి మాట్లాడుతూ 6,7,8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పరిష్కరించాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డిలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జక్కజంగారెడ్డి, జక్క మహేందర్ రెడ్డిలు ఉన్నారు.

ఎఫ్ఎస్‌సీఏ ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండ

మండల కేంద్రంలో స్థానిక ఎఫ్ఎస్‌సీఏ ఆధ్వర్యంలో శనివారం కళ్ళ అద్దాల పంపిణీ చేశారు. 70 మందికి దాత డాక్టర్ కుంభం రామచంద్రారెడ్డి అద్దాల పంపిణీకి రూ.40 వేల వరకు ఖర్చు భరించారు. ఆయన దాతృత్వానికి సభ్యులు అభినందించారు. ఎఫ్ఎస్‌సిఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు ఎంపీటీసీలు పాలుచం రమేష్ కుందారపు యశోద కొమురయ్య మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట పాపిరెడ్డి మాజీ ఎంపీటీసీ ఐటి పాముల జ్యోతి సత్యనారాయణ గంజి చండీ ప్రసాద్ భాస్కర్ కాసుల వెంకన్న సత్యనారాయణ రెడ్డి కూర శ్రీనివాస్ పబ్బు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ కోర్స్‌కు ఆన్‌లైన్ పరీక్ష

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాల పహాడినగర్ భువనగిరిలో శనివారం టెక్స్ అకాడమీ బిఎస్‌సిబి.కామ్, బిబి విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హత గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించింది. డిగ్రీ చదువుతున్న ఆరే రితీష్, గోపబోయిన వంశీ, అందెల కార్తీక్, కట్టెకోల పూజ ఎంపికైనందుకు శ్రీ నవభారత్ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు. కళాశాల వైస్-ప్రిన్సిపాల్ గుర్రాల యెల్లేష్ ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్, యాజమాన్యానికి ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ తుంగతుర్తి సంతోష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కూనూరులో ఉచిత దంతవైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మండలంలోని కునూరు గ్రామంలో సంధ్య డెంటల్ క్లినిక్, ఆ గ్రామ ఎంపిటిసి పాశం శివ నందు ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పాశం శివానంద్ మాట్లాడుతూ దంత సంరక్షణ ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమని తెలిపారు. ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత దంత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువ ప్రజా ప్రతినిధులు ఎన్నికైనప్పుడు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతారని వారికి సందర్భంగా తెలిపారు. డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, బ్రెష్, పేస్టు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివనాగప్రసాద్, కర్తాల శ్రీనివాస్, గోపి సుధాకర్, గుండ్ల శ్రీనివాస్, డోకే బాలకృష్ణలు పాల్గొన్నారు.

చల్లూరులో సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి మేడారం చల్లూరులో శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణ ఇతర నాయకులు వనప్రవేశం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దల పైన పూజలు నిర్వహించిన అనంతరం మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి వారిని సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నాగరాణి, నాగజ్యోతి, శ్రావణిలు భువనగిరిలో కంప్యూటర్ కోచింగ్ తీసుకుంటున్నందున శనివారం వారికి జెల్ల పరమేష్ యువసేన తరఫున అధ్యక్షులు పరమేష్ రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కర్ణాకర్, భాస్కర్, ప్రసాద్, గణేష్, హరికిషన్, నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెల్ల పరమేష్ కు విద్యార్థులు కృతజ్ఞతలు చెప్పారు.

జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో ప్రతి యేడు నిర్వహించే శ్రీ లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. జాతర ఏర్పాట్లపై శనివారం సమీక్ష సమావేశాన్ని ఆలయ పరిధిలో ఆర్డీవో అమరేందర్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులకు సూచించారు. ముఖ్యంగా భక్తులు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వస్తారు కావున వారికి నీటి వసతి, మరుగుదొడ్లు, వైద్య సేవలు, విద్యుత్‌తో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాటు కలిగించాలని సూచించారు. అనంతరం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. దీంతోపాటు ఆలయ నూతన ఉత్సవ కమిటీని నియమించడం జరిగింది. కమిటీ చైర్మన్ గా గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు సంధిగారి బసవయ్య ను ఎన్నుకున్నారు. వీరితోపాటు కమిటీ సభ్యులు ఆలేటి బలరాం, ఆల్వా గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, బుర్రి శివలింగం గౌడ్, గోరుకంటి సుజాతలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, బెండ ప్రవీణ్, గ్రామ పెద్దలు బొమ్మగాని బసవయ్య, ఎర్రబోతు శ్రీనివాస్, ఆల్వ మైహిపాల్ రెడ్డి ఉన్నారు.

పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని శారాజీపేట గ్రామంలో క్షేత్రసందర్శనలో భాగంగా రైతుల పొలాలను జిల్లా వ్యవసాయాధికారి అనురాద, మండల వ్యవసాయాధికారి దీప్తి, ఏఈఓ నాగార్జునతో కలిసి పరిశీలించి రైతులకు పలు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. ఈ యాసంగిలో కాండం తొలిచే పురుగు నారుమడిలో మరియు ప్రధాన పొలంలో ఆశించి పంటలను నష్టపరుస్తున్నదని, పిలకదశలో ఉన్న వరిపైరులో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10కిలోలు (లేదా) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు (లేదా) క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలని సూచించారు. కాండం తొలిచే పురుగు లార్వాదశలో వరి పంటనునష్టపరు స్తున్నదని, లీటర్ నీటిలో కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 2 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు. వరిపంట చిరుపొట్ట దశలో కాండం తొలిచే పురుగు రెక్కల పురుగుల ఉధృతి గమనించినట్లైతే లీటర్ నీటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్పీ 2 గ్రా.(400 గ్రా./ఎకరాకు) లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 ఎం ల్ (60ఎంల్ /ఎకరాకు) లేదా ఐసోసైక్లోసీరమ్ 0.6ఎంల్ (120ఎంల్ /ఎకరాకు) పిచికారి చేయాలి. వరి పొలంలో జింక్ పోషకాల లోపం మరియు సూక్ష్మ పోషకాల లోపాలు ఉన్నట్లైతే నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ం10 గ్రాముల 13-0-45 నీ కలిపి పిచికారి చేయాలని వివరించారు. పైరుపై అగ్గి తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ/ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. ఈ క్షేత్ర సందర్శనలో మండల వ్యవసాయాధికారి దీప్తి, ఏఈఓ నాగార్జున రైతులు అయిల భాస్కర్, అయిల కృష్ణమూర్తి, రంగు కరుణాకర్, అయిల బక్కమ్మ కొమురయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాల ఉపాధ్యాయులను రెగ్యూలర్ చేయాలి

- ప్రత్యేక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు 20 సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తూ అన్ని అర్హతలు కలిగి కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తున్న ఐఈఆర్‌పి ఉపాధ్యాయులను ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 1,523 లలో క్రమబద్దీకరించి న్యాయం జరిగేలా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిలువేరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కిరణ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం నాయకురాలు సంధ్యారాణి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వారు రాజపేటలో మీడియాతో మాట్లాడారు. ఐఈఆర్‌పి లకు మానవతా దృక్పథంతో న్యాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రములో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు 996 మంది ఐఈఆర్‌పి ఉపాధ్యాయులు గత 20 సంవత్సరాల నుండి విద్యాబోధన చేస్తూ కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని, వారికి స్పెషల్ బీఈడి డీఈడి కలిగి ఉండి నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి రోస్టర్ కమ్ రిజర్వేషన్ పద్ధతిలో నియామకం జరిగిందన్నారు. అలాగే దివ్యాంగ పిల్లల విద్యా బోధనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆమోదం పొందిన రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేత గుర్తింపబడిన సర్టిఫికేట్ కలిగి ఉన్నారని, అన్ని రకాల అర్హతలు ఉన్నా క్రమబద్ధీకరణకు గురించి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదన్నారు. గత సెప్టెంబర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా చేస్తున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాగా ఇప్పటివరకు శాంక్షన్ పోస్ట్ ఉన్నా కూడా ఉపాధ్యాయులు క్రమబద్ధీకరణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఐఈఆర్‌పి ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేసి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

రైతులు, కార్మికులు మోడీ ప్రభుత్వానికి గిట్టరు

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్

నవతెలంగాణ-రాజాపేట

మోడీ ప్రభుత్వానికి రైతులు, కార్మికులు గిట్టరని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. శనివారం మండలం కేంద్రంలో ఐఎఫ్‌టీయూ, ఇతర విప్లవకర ట్రేడ్ యూనియన్‌లు రైతుశుభకరన్ హత్యను ఖండిస్తూ నిరసన తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ 2020లో మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 13 నెలలుగా పోరాడిన ఫలితంగా దిగివచ్చిన మోడీ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకతప్పలేదని, ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన కనీస మద్దతు ధరను నేటికీ అమలు చేయకపోవడం, చట్టం చేస్తానని చెప్పి ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని ఢిల్లీలో రైతులు మోడీని నిలదీస్తుంటే తట్టుకోలేక రైతు ఉద్యమంపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ, పంజాబ్, హర్యానా బార్డర్‌లో రైతులపై రబ్బరు బుల్లెట్‌లతో కాల్పులు జరిపి ఒక యువ రైతును కాల్చి చంపిన మోడీ ప్రభుత్వం రైతుల పక్షపాతి ఎలా అవుతుందని ప్రశ్నించారు. భారత్, పాకిస్తాన్, చైనాలకు బార్డర్‌లలో యుద్ధం జరిగినట్లుగా దేశానికి తిండి పెడుతున్న, దేశ ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్రను పోషిస్తున్న రైతులు,మోడీ గతంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది కనీస మద్దతు ధరను చట్టం చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం ను తప్పు పడుతూ,ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే జవాన్‌లతో, పోలీస్‌లతో కాల్పులు



జరపడం,రైతులను హత్యలు చేయడం దేనికి సంకేతం అని నిలదీశారు. దేశానికి వెన్నెముక,అన్నదాత రైతు పై రబ్బరు బుల్లెట్ లు, భాష్పవాయువు, వాటర్ కెనాన్‌లు, టియర్‌గ్యాస్‌లు, రోడ్‌పై ట్రాక్టర్‌లు రాకుండా ఇనుప మేకులు, ముళ్ళకంచెలు, తీవ్రమైన నిర్బంధంతో అడ్డుకోవడం, అణిచివేతను అమలు చేయడం,రాముడి ఇంటింటికి అక్షింతల పేరుతో మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.ఇలాంటి దగాకోరు పాలనకు చరమగీతం పాడేందుకు దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండా లని జనార్ధన్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, బైకని బిక్ష పతి,బుగ్గ కొమురయ్య, కొలిపాక బాలయ్య, కాకళ్ల సిద్దులు, కొజిగ వీరయ్య,మేక ఉపేందర్,ఎర్రగోకుల రంజిత్,దోమల పాండు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. కలెక్టర్‌గా తులసి, డీఈఓగా అద్విత, ఎంఈఓగా వర్షిత, ఎంపీఓగా అజిత్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులుగా వర్షిత్‌సాయి, మరికొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిలు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రఘుప్రసాద్, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహాగౌడ్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జంపాల కృష్ణ, దొనకొండ యాదయ్య, మల్లయ్య, కవిత, దివ్య, అంబిక, రాశి, అలివేలు, సంగీత, కీర్తి, ప్రియాంక పాల్గొన్నారు.

వరండాలోనే వంటలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాదాపు 15 సంవత్సరాల క్రితం రూ.1 లక్ష వ్యయంతో వంటగది నిర్మాణం పనులు చేపట్టి మధ్యలోనే ఆపివేయడంతో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులు వరండాలోనే వంటలు చేసి పెట్టాల్సి వస్తుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎనుర్జీ ఎస్ నిధులతో దాదాపు లక్షా 25 వేల రూపాయలు 2016 సంవత్సరంలో కేటాయించగా బేస్మెంట్ వరకు లేపి పనులను నిలిపివేశారు. అలాగే విద్యార్థులకు మరుగుదొడ్లు సరిగా లేవని, పాఠశాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉందని పాఠశాల హెచ్‌ఎం విజయరాణి తెలిపారు.

ఏసీపీకి సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ డివిజన్ నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పటోళ్ల మధుసూదన్ రెడ్డిని చౌటుప్పల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు పర్నే శివరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ముగిసిన సమ్మక్క సారలమ్మల జాతర



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక, ఆలేరు పట్టణ సరిహద్దుల్లో తెలిసిన సమ్మక్క సారలమ్మల జాతర నాలుగు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కొలువుదీరిన అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సారలమ్మ గద్దెకు చేరగా, గురువారం సమ్మక్క గద్దెకు చేరుకుంది. సమ్మక్క,సారలమ్మ వెంచర్ నిర్వాహకులు సబితరెడ్డి ఆధ్వర్యంలోజాతర జరుగుతుండగా, భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. అమ్మ వార్లను దర్శించుకున్నారు. అమ్మవార్లకు సబితారెడ్డి ఆధ్వర్యంలో శేషాద్రి నాయుడు శ్రీధర్ బాబులు వడిబియ్యం నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నుండి ప్రారంభమైన సమ్మక సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం సారలమ్మ, పడిగిద్ద రాజు గద్దలపై కొలువుదీరగా, గురువారం మధ్యాహ్నం వనదేవతలు, సాయంత్రం సమ్మక్క భక్తుల కొలా హలము మధ్య గద్దెలపై డప్పు చప్పులతో వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లగా దేవతలు కొలువుదీరారు. నాలుగు రోజులపాటు భక్తుల రాకతో సమ్మక సారలమ్మల జాతర పండగ పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను శనివారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలనీ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, ఓబిసి సెల్ జిల్లా కో ఆర్డి నేటర్ దెవరుప్పల ఐలయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవరుప్పల బాలయ్య, నాయకులు గ్రామస్థులు దానబోయిన మల్లేశం, జేరిపోతుల చంద్రయ్య, దానబోయిన కరుణాకర్, గుంటి గంగయ్య, గుంటి రాజు యాదవ్, దాన బోయిన పోచయ్య,గుండా అశోక్, ఎల్లయ్య , వెంకటయ్య కృష్ణ, నాగరాజు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మోటకొండూర్ మండల కేంద్రంలోని మహలక్ష్మీ గార్డెన్‌లో బుగ్గ శ్రీనివాస్ కుమార్తె స్వప్న, రాహుల్ వివాహ వేడుకకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు హత్యను ఖండిస్తూ నిరసన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

శుభకరంసింగ్ హత్యను ఖండిస్తూ ఆలేరు విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎంఎల్) ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎఫ్‌టుయు, ఏకెఎమ్ఎస్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అబద్దాలతో, అహంకారంతో, రాక్షసతత్వంతో కూడిన మోడీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు ఇంటికి సాగ నంపాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతిలు ప్రజలకు, రైతులు, కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. ఐఎఫ్‌టియులు, ఎచ్‌ఎంకేపీ,ఎస్. టి యు, టియు సీ ఐ, ఏఐఎఫ్‌టియు(న్యూ) ఎన్‌డీఎల్‌ఎఫ్‌లు రైతులపై మోడీ ప్రభుత్వ దమనకాండ ను నిరసించారు. ఈ సందర్భంగా జనార్ధన్, బిక్ష పతి లు మాట్లాడుతూ,2019-20 లో మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ 13 నెలలుగా ఢిల్లీ సరిహద్దులో దేశ రైతాంగం పెద్ద ఎత్తున పోరాడిందనిఆ పోరాటానికి దిగివచ్చిన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు, ఐఎఫ్‌టియు, ప్రజా సంఘాల నాయకులు తమ్మడి అంజయ్య, పంజాల మురళి, ఆర్ ఉదయ్, దార భాస్కర్, ఇక్కిరి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలపరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

చండూర్ జెడ్పీహెచ్ఎస్‌కు ప్రహరీ నిల్

నవతెలంగాణ-చండూరు



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడంతో వి ద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గతంలో పాఠశాలకు ప్రహరీ ఉండేది. ఏడు నెలల క్రితం పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా దానిని తొలగిం చారు. ఆ తర్వాత నిర్మాణం చేపట్టడం లేదు. గోడ లేకపోవడంతో పాఠశాలలోకి రాత్రి సమయంలో మందుబాబులు ప్రవేశిస్తున్నారు. మద్యం తాగి ఖాళీ సీసాలను పగులగొడుతున్నారు.దీతో ఉదయాన్నే వచ్చిన విద్యార్థు లకు వాటి వలన గాయాలైన సంఘటనలు ఉన్నాయి. అంతేకాక ప్రహరీ లేకపోవడంతో పాఠశాల సమయంలో మేకలు, పందులు, కుక్కలు పాఠశాలలోకి వచ్చి సంచరిస్తున్నాయి. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు కోరుతున్నారు.

గుండా సుశీల దంపతులకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అరవింద మాత మందిరం నందు 52వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఖమ్మం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి భజన పోటీలలో హుజూర్‌నగర్ అన్నమయ్య భజన బృందం వారికి ప్రథమ బహుమతి వచ్చిన సందర్భంగా నియోజకవర్గంలోని రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం,జానపద కళాకారుల సంక్షేమ సంఘం తరపున కనకదుర్గమ్మ దేవాలయంలో మండలి గౌరవాధ్యక్షులు గుండా సుశీల భద్రయ్య దంపతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతగానిసత్యనారాయణ,అన్నమయ్య మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు బాచి మంచి కొండయ్య అనంతలక్ష్మి చిప్పిడి భిక్షం, ఆకుల రాము, రజని, వెన్న పద్మ, దామెర అనంతలక్ష్మి, సరస్వతి, సత్యవతి, శ్రావణి, ఆండాలు, సుబ్బమ్మ, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సత్వరన్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలి

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే

నవతెలంగాణ-కోదాడరూరల్



కేసులు పెండింగ్‌లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు.శనివారం పట్టణంలోని కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ప్రారంభోత్సవంతో పాటు కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలన్నారు కోదాడ బార్ అసోసియేషన్ న్యాయవ్యవస్థ ప్రతిష్టతకు చేస్తున్న కృషిని అభినందించారు. హైకోర్టు జడ్జిలు వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ సేనారెడ్డి, పుల్లా కార్తీక్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు వృత్తి నైపుణ్య విలువలను అందించాలని సూచించారు. భవిష్యత్ తరాలు న్యాయవాద వృత్తిని స్వీకరించే విధంగా ఆదర్శంగా నిలవాలన్నారు. అదనపు కోర్టులు కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడతాయన్నారు .నూతన భవన నిర్మాణాన్ని బార్ అసోసియేషన్ కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. కోదాడలో కోర్టుల భవన నిర్మాణాలు చారితాత్మకంగా నిలవాలన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబతిని నాగార్జున మాట్లాడుతూ కోదాడ కోర్టు నిర్భవన నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కోదాడ బార్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కోదాడకు అదనపు కోర్టులు మంజూరు చేయడం తో కక్షిదారులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోనే న్యాయం పొందే అవకాశం కలిగిందన్నారు కోదాడకు అడిషనల్ జిల్లా కోర్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న సుధాకర్‌రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే ,హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లే నాగేశ్వరరావు ,కొల్లి సత్యనారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, జాయింట్ సెక్రెటరీ సీతారామరాజు కోశాధికారి పాష,కార్యదర్శి రాజు, సూర్యాపేట డీఎస్పీ రవి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు..

కోదాడలో అదనపు కోర్టుల ప్రారంభానికి, కోర్టుకు నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు న్యాయమూర్తులను కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేదమంత్రాలతో పూర్ణకుంభాలతో వేద పండితుల మంత్రోచ్చారణల తో స్వాగతం పలికారు.కోర్టుల ప్రారంభోత్సవం అనంతరం వేదిక వద్ద హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి హైకోర్టు న్యాయమూర్తులకు పుష్పగుచ్చాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సభ కార్యక్రమాలు ముగిసిన తర్వాత వేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయమూర్తులకు మెమెంటోలు అందజేసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాదు శరత్‌బాబు, కోశాధికారి పాషా, కార్యదర్శి రాజు, అసోసియేషన్ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పోవమ్మా తల్లీ.. పోయిరావమ్మా

- తల్లీకూతుళ్ల వనప్రవేశంతో ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-రాజపేట

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర మండలంలోని మూడు ప్రదేశాలలో శనివారం సమ్మక్క సారలమ్మ వనప్రదేశంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి నాలుగు రోజులపాటు జరిగిన జాతరకు సుమారు లక్షమంది భక్తజనులు అమ్మవార్ల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్క పెల్లి గ్రామాలలో ఈ జాతరలు జరిగాయి. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమై, 21వ తేదీన సారలమ్మ గద్దె పైకి ఆగమనం, 22వ తేదీన సమ్మక్క గద్దె పైన కొలువు తీరడం, 23వ తేదీన మొక్కులు జరిగాయి. సుమారు 150 మందికి పైగా వివిధ హోదాలలో గల పోలీసు, అధికారులు విధులు నిర్వర్తించారు. డీసీపీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏసీపీ రమేష్ ఎగిరిగుట్ట సీఐ వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో రాజపేట ఎస్సై బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నర్సింలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద



బిక్షమయ్య గౌడ్, అదనపు కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డిఓ అమరేందర్ దంపతులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజపేట మండల వివిధ పార్టీల అధ్యక్షులు కాయితీ బాలు రెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిగుళ్ల లింగం, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ గోపగాని బాలమ్మని యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచ్‌లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. చల్లూరులో మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామచంద్రారెడ్డిలు జాతర ఏర్పాట్లు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టగా, లక్ష్మక్కపల్లిలో ఒకే కుటుంబంకు చెందినవారు జాతర నిర్వహించారు. 30 సంవత్సరాలుగా చిన్న మేడారంలో జరుగుతుండగా ఈసారి 15వ, జాతర జరగడం విశేషం. 11 మంది ట్రస్టు సభ్యులు నిర్వాణ బాధ్యతలు తీసుకోగా ప్రత్యేకంగా ఈసారి ఇన్చార్జీలుగా చింతల అంజయ్య, చింతల సంపత్, చింతల సత్తయ్య, చింతల నరేందర్‌లు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా జరిగేలా వ్యవహరి ంచారన్నారు. ముగింపు రోజు మొక్కలు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు జాతరలో పాల్గొన్నారు. శనివారం అమ్మవార్ల వనప్రవేశం సాంప్రదాయ రీతిలో నిర్వహించారు.

ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను రెగ్యులర్ చేయాలని వినతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకేంద్రాల్లో ఉన్న ఎలక్ట్రిసిటీ స్టోర్‌లలో పనిచేస్తున్న హమాలీలను రెగ్యులర్ చేస్తూ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం సీపీఐ(ఎం) శాసనసభాపక్ష మాజీ నాయకుడు జూలకంటి రంగారెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కత్తుల యాదయ్యలతో కలిసి రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను ప్రజాభవన్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 220 మంది ఎలక్ట్రిసిటీ స్టోర్ కార్మికులుగా విద్యుత్ పరికరాలు ఎగుమతి, దిగుమతులు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం పారిశ్రామిక అభివృద్ధిలో విద్యుత్ పరికరాలను లోడింగ్ అన్‌లోడింగ్ నిర్వహిస్తూ ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత ప్రమాదకరమైన బరువైన సామగ్రిని ప్రమాదాలకు గురవుతూ అభద్రత భావంతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.విద్యుత్ శాఖలో 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మమ్ములను గత ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తి చేశామన్నారు.ఇదే సంస్థలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించినది అదేవిధంగా ఎలక్ట్రిసిటీ స్టోర్లలో ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తున్న కార్మికులను ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు శ్రీనివాస్, శంకర్, యాదగిరిరెడ్డి తదితరులు ఉన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగాలు

డీఎంహెచ్ఓ పరిపూర్ణాచారి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో కాంట్రాక్టు పద్ధతిలో అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు (ఎంబిబిఎస్) రెండు పోస్టులు, రిజిస్టర్ విత్ టిఎస్ మెడికల్ కౌన్సిల్ సభ్యులై ఉండాలి. ఎంఎల్‌హెచ్‌పి 14 పోస్టులకు గాను ఎంబిబిఎస్ అర్హత ఉండి, బిఎఎంఎస్, బిఎస్‌సి నర్సింగ్ చేసి ఉండాలి, జిఎన్ఎమ్ అభ్యర్థులకు ఇగ్నో వారి బ్రిడ్జి కోర్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. స్టాఫ్ నర్స్ పోస్టులు 18కి గాను బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎమ్ నర్సింగ్ కౌన్సిలింగ్ రిజిస్టర్ కలిగిన అభ్యర్థులు అర్హులు. రిఫ్రిజిరేటర్ మెకానిక్ ఒక పోస్టుకు గాను ఐటిఐ ఇన్ డిప్లమా ఎయిర్ కండిషన్ కోర్స్ చేసి ఉండాలి. వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ ఒక పోస్టుకు గాను ఏదైనా గ్రాడ్యుయేట్ కంప్యూటర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. ఫిజియోథెరిస్ట్ ఒక పోస్టుకు గాను ఎంబిబిఎస్, ఫిజియోథెరపిస్టు అయి ఉండాలి. టీబీ హెల్త్ విజిటర్ ఒక పోస్టుకు గాను సైన్స్ నందు డిగ్రీ కలిగి ఉండి ఇంటర్ కలిగి టీబి కోర్సు చేసి ఉండాలి. కంప్యూటర్ సర్టిఫికెట్ కలిగి ఎంపీడబ్ల్యూ సానిటరీ ఇన్స్పెక్టర్ కోర్స్ కలిగి ఉండాలి. డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ ఒక పోస్ట్ కు గాను పబ్లిక్ హెల్త్ నందు మాస్టర్ డిగ్రీ లేదా పబ్లిక్ హెల్త్ నందు డిప్లమా, లేదా ఎం ఏ సోషియాలజీ లేదా ఎం ఎస్ డబ్ల్యూ లేదా ఎంఎస్సీ సోషల్ సైన్స్ కలిగి ఉండాలి. 26 ఫిబ్రవరి 2024 నుంచి మార్చి 1వ తేదీ 2024 వరకు దరఖాస్తులను, జిల్లా కలెక్టర్ వెబ్సైట్లో గైడ్లైన్సును చూసుకొని మార్చ్ ఒకటవ తేదీ సాయంత్రం ఐదు లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వెబ్సైట్: డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ. యాదాద్రి.తెలంగాణ.గౌట్. ఇన్. వెబ్సైట్లో సంప్రదించాలని సూచించారు.

డబ్బులు రికవరీ చేసి నష్టపోయిన లబ్దిదారులకు ఇప్పించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



గొర్రెల పథకం స్కాం కింద అరెస్ట్ అయిన నలుగురు అధికారులు రవి, ఆదిత్య కేశవ సాయి, రఘుపతిరెడ్డి, గణేష్ ల నుండి రూ.2.10కోట్లను రికవరీ చేసి నష్టపోయిన గొల్ల కురుమల లబ్దిదారులకు అందించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడియం లింగయ్య కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమల కోసం గొర్రెల పథకాన్ని ప్రవేశపెడితే ఈ పథకాన్ని అదునుగా చేసుకొని పశుసంవర్ధక అధికారులు నలుగురు కలిసి రూ.2.10కోట్లతో స్కాం చేయడం జరిగిందన్నారు.ఈ నలుగురు అధికారులను తక్షణమే అరెస్టు చేసి వీరి నుండి రెండు కోట్ల పది లక్షల రూపాయల నుండి రికవరీ చేయాలని జిఎంపిఎస్ డిమాండ్ చేస్తా ఉందన్నారు.గతంలో గొల్ల కురుమలకు పంచే గొర్రెలలో అవకతవకలు జరిగి నాయని, లబ్ధిదారులకు నష్టం జరుగిందని, సంబంధిత అధికారులు బ్రోకర్లుగా మారి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. దీనిపై జిఎంపిఎస్ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగినదని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ సంబంధిత అధికారులకు దున్నపోతు మీద వాన పడ్డన్నట్టుగానైన లేదన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగపరచిన ఏ స్థాయి అధికారులనైనా శిక్షించాలని అదేవిధంగా వీరి వల్ల నష్టపోయిన గొల్ల కురుమలకు నష్టపరిహారం తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. గతంలో అనేకమంది లబ్ధిదారులు పెద్ద మొత్తంలో నష్టపోయినారని అటువంటి వారి జాబితాను తీసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేసిన అధికారుల నుండి డబ్బు రికవరీ చేసి నష్టపోయిన లబ్దిదారులకు ఇవ్వాలని చెప్పేసి ప్రభుత్వాన్ని కోరుతాఉన్నామన్నారు. వీటన్నిటిని తక్షణమే పరిశీలించి అమలు చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

సమాజానికి అమ్మానాన్న ఫౌండేషన్ సేవలు ఎంతో అవసరం

నవతెలంగాణ-సూర్యాపేట

యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత ఎస్పీ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని తీసి వారు జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పట్టు సాధించేలా క్రీడలు నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుట్టిన ఊరుకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెరుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవలో తమ ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భారత్ మహాజన్, బోల్లేద్దు దశరథ, పెరుమాళ్ళ మౌనిష్, గుండగానీ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని అనాజిపురం గ్రామంలో ప్రభుత్వ క్రీడా సామాగ్రిని యువకులకు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా సామాగ్రితో యువకులందరూ క్రీడలు ఆడుకుంటూ వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, క్రీడల తోటి గ్రామానికి, మండలానికి మంచి గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్ ఏదునూరి మల్లేశం, పంచాయతీ సెక్రెటరీ బట్టు స్వాతి, మాజీ వార్డు మెంబర్లు మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, నాయకులు వెలిశాల కృష్ణ, వెలిశాల మురళి, కదారి భరత్, గోగు మల్లేశం, పిట్టల శ్రీశైలం, కారోబార్ బొల్లెపల్లి స్వామి, యువకులు పాల్గొన్నారు.

విద్యతోపాటు లలితకళలలో ప్రావీణ్యం సాధించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు బాల్య దశ నుండే విద్యతో పాటు లలిత కళలు, సాహిత్యం, ఆటలతో పాటు పలు అంశాలో శిక్షణ పొందితే భవిష్యత్‌కు భరోసాగా నిలుస్తాయని విశ్రాంత అధ్యాపకుడు హమీద్ ఖాన్ అన్నారు.నాల్గో శనివారాన్ని ం పురస్కరించుకుని పాఠశాలల్లో నిర్వహించే నో బ్యాగ్ డే కార్యక్రమం సందర్భంగా బాల్ భవన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన లలిత కళల పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని బాల్ భవన్ సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఇతర యాక్టివిటీ లో చురుకుగా వుండాలన్నారు. సృజనాత్మకత ,మానసిక వికాసం పెంపు,స్టేజి అంటే భయం వుండదని,ఆత్మస్థైర్యం మెరుగు అవుతుందని వీటి వల్ల ఆడుతూ పాడుతూ విద్య నేర్చుకుంటే ఎక్కువ నైపుణ్యం చూపుతారని వివరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి మాట్లాడుతూ స్టూడెంట్స్ లో అంతర్లీనంగా దాగిన నైపుణ్యాలను వెలికి తీసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మేలు జరుగుతుందని ఈ సందర్భంగా బాల్ భవన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులకు విద్యతో పాటు పలు అంశాలలో అవకాశం అందిస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణికి, బాల్ భవన్ పర్యవేక్షకులు బండి రాధాకృష్ణారెడ్డి, సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమా,సత్యనారాయణసింగ్, బండారు వీరయ్య, దాత హమీద్‌ఖాన్‌ను కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, స్టూడెంట్స్,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన ఈనాడు దినపత్రిక విలేకరి వనమాల వెంకటేష్-మాధవిల పుత్రిక చైత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని చిన్నారి చైత్రని ఆశీర్వదించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, కంకణాల వెంకటరెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు చిరంజీవిని ఆశీర్వదించారు. కేతావత్ శ్రీను నాయక్, మోతిరాం, కేతావత్ జగన్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయండి

నవతెలంగాణ-దామరచర్ల

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించారు. నల్గొండ జిల్లాలో దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శనివారం పరిశీలించిన అయన అనంతరం అధికారులతో ప్లాంట్ పనుల పురోగతి పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.ప్లాంట్ నిర్మాణం జరిగిన జాప్యం గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా పనులను వేగవంతం చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు.ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా ఉపేక్షించబోమని తేల్చిచెప్పారు.

ఘనస్వాగతం

ప్లాంట్ పరిశీలనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ,సిఎండి రిజ్వి ,జిల్లా కలెక్టర్ హరిచందన ,ఎస్పీ చందనా దీప్తి ,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు..

సాగర్ నీటితో చెర్వులు నింపాలి

నవతెలంగాణ-మునగాల



సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి గ్రామాల్లో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వేసవి కాలం రాకముందే గ్రామాల్లో మంచినీటి ఎద్దడి మొదలైందని చెప్పారు.సాగర్ ఎడమ కాల్వకు పదిరోజుల పాటు నీటిని విడుదల చేసి చెర్వులు, కుంటలు నింపాలని సూచించారు.ఈ ఏడాది తీవ్ర వర్షాబావ పరిస్థితులు నెలకొనడంతో బోరు బావుల్లో నీరు దొ రకటం లేదని గుర్తు చేశారు.ఎడమ కాల్వపై వున్న ఎత్తిపోతల పథకాల కింద కూడా చెర్వులు ఎండిపోయాయాని చెప్పారు. బోరు బావుల్లో భూగర్భజలాలు ఇంకిపోయి అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో గ్రామాలలో మంచినీటి కొరత మరింత తీవ్రమైందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తాగునీటి సమస్యను తీర్చేందుకు వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని వదలని కోరారు. ఈ విషయమై వెంటనే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టల కింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు.

మూలమలుపు ప్రమాదాలకు చెక్

- ఆర్అండ్‌బీ డీఈ సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామ సమీపంలో హెచ్‌పీ పెట్రోల్ బంకు దగ్గర్లో ఉన్న మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.గత 15 రోజులలో ఆరు ప్రమాదాలు జరిగి తీవ్రంగా గాయపడ్డారు.ఈ విషయం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ద్వారా ఆర్ అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే జిల్లా ఆర్అండ్‌బీ డీఈ సుధాకర్‌రెడ్డి శనివారం ప్రమాదాలు జరిగే మూలమలుపులను బత్తుల ఉషయ్యతో కలిసి సందర్శించారు ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు బొడిగె స్వామి, మేడి వెంకన్న, వెల్లేముల నర్సిరెడ్డి, సోమనబోయిన లక్ష్మణ్, సోమనబోయిన మహేష్, పొట్టపంగి స్వామి, సోమనబోయిన నాగరాజు, విశ్వనాథుల గణేష్, సోమనబోయిన యాదగిరి, బింగి సాయిరాం, మేడి రామారావు, చిరుమర్తి ఠాగూర్, చిరుమర్తి ప్రేమ్‌కుమార్ దితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ పంపిణీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా అందజేసేటటువంటి పదవ తరగతి స్టడీ మెటీరియల్ శనివారం కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఫౌండేషన్ చైర్మెన్ చెలంపాండు రంగారావు ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మాథ్స్, సైన్స్ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ పరీక్షల సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,సిపిఐ

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-హాలియా

మండలపరిధిలోని అనుముల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జె.చంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా తోకల గంగోత్రి, ఎమ్మెల్యేగా అల్లి రోహిత్, ఎమ్మెల్సీగా చినాల శ్రావ్య, జిల్లా కలెక్టర్‌గా అందుగుల అక్షయ, డీఈవోగా బ్యాల, మండల విద్యాధికారిగా పాల్వాయి పూజిత, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా జశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా టి.బిందుశ్రీ మరియు ఇతర విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించడం జరిగింది. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అధికారులకు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాథ్, నిమ్మల నిర్మల దేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచి కంటి మధుసూధన్ ,కంచర్ల రజిత,కట్టెబోయిన సౌజన్య, తూటిపల్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మున్సిపాలిటీ బడ్జెట్ ఆమోదం

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపల్ కార్యాలయము నందు శనివారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ బడ్జెట్ సమావేశంలో 2023- 24 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ను, 2024- 25 ఆర్థిక సంవత్సరానికి 15.36 కోట్లకు అంచనా బడ్జెట్ ను ఈ సమా వేశంలో ఆమోదించారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

విశ్వంబర సినిమా షూటింగ్

నవతెలంగాణ-హాలియా



యువీ క్రియేషన్స్ సమర్పించిన వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర సినిమా షూటింగ్ శనివారం హాలియాలోని వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీస్లో నిర్వహించారు. రైస్ మిల్లులో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. ఉదయం 8 గంటలకే సినిమా షూటింగ్ మొదలు కావడంతో మెగాస్టార్ చిరంజీవి షూటింగ్ కార్యక్రమాల్లో మునిగిపోయారు. సినిమాలో హీరోయిన్‌గా త్రిష నటిస్తున్నారు. చిరుతో పాటు ప్రముఖ ఆర్టిస్టులైన రాజా రవీంద్ర, హర్షవర్ధన్, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఫేం చమ్మక్ చంద్ర, ప్రవీణ్, రోహన్, అకుల్, కుసుం తదితర ఆర్టిస్టులు రైస్ మిల్లులో జరిగిన షూటింగ్‌లో పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశయాలే స్ఫూర్తి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ డా.రాంచందర్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంత్ సేవాలాల్ ఆశయాలే గిరిజనులకు యువతకు స్పూర్తి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు అన్నారు. సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలాల్ మార్గం అందరికీ అచరణీయమని చెప్పారు. అహింస మార్గాన్ని సూచించిన శాంతి పరస్పర సహకారం కోసం కృషి చేశారని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ అనాడే చెప్పిన గొప్ప మనిషి అని పేర్కొన్నారు. ప్రతి తండాలు, మారుమూల గూడెంలలో వారీ ఆశయాలను తీసుకపోవాలని చెప్పారు. ప్రభుత్వం గిరిజనులకు ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు అదనంగా మరో రూ.కోటి మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్ పదవి గిరిజనులకు ఇచ్చి ప్రాధాన్యత కల్పించారని తెపారు. మొదట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి క్యాంప్ లోని బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బంజారా మహిళల వేషధారణ, కోలాటం, డప్పు వాయిద్యాలు పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం రమేష్ మాహా రాజ్ మహాబోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దీరవత్ స్కైలాబ్ నాయక్, రతన్ సింగ్ నాయక్, ఎంపీపీ నందిని



రవితేజ, త్రిపురరాం జెడ్పీటిసి భారతి భాస్కర్ నాయక్,శ్రీనివాస్, కృష్ణయ్య, నాగు నాయక్, సిద్ధు నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, నాగరాజు నాయక్, మాన్య నాయక్, రవి నాయక్, మాంగ్య నాయక్, చక్రి నాయక్,అశోక్ నాయక్, సీతారాం నాయక్, నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకింగ్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్

- ఐడీబీఐ రీజినల్ హెడ్ హసీం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమర్పించిన బ్యాంకింగ్ చైర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ప్రముఖ బ్యాంకింగ్ , పారిశ్రామిక రంగం నుండి వక్తలు విచ్చేసి విద్యార్థులనుదేశించి ప్రసంగించారు.ఐడిబిఐ రీజినల్ హెడ్ హసీం బ్యాంకింగ్ రంగంలో కామర్స్, మేనేజ్మెంట్ , ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై ప్రసంగించారు. రాబోవు రోజుల్లో బ్యాంకులు , వాటి యొక్క విస్తృతమైన సేవలను సామాన్య ప్రజలకు అందించడంలో మానవ వనరుల అవసరాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు వివరించారు.అనంతరం వీరకుమార్ వల్లాల సింబయోలజీ అండ్ సెక్యూరిటీస్ సంస్థ హైదరాబాద్ - హెచ్ ఆర్ రంగంలో వివిధ మెలకువలను విద్యార్థులకు వివరించారు. ఎంపిక ప్రక్రియలో ఉద్యోగార్థులు పాటించాల్సిన నియమాలను, ఇంటర్వ్యూకు ప్రిపేర్ అయ్యే విధానం, యాజమాన్యం కోరుకునే ఉత్తమ లక్షణాలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. అనంతరం ప్రశాంత్ సాగి ఎవరెస్ట్ టెక్నాలజీస్ హైదరాబాద్ హెచ్‌ఆర్ ఆపరేషన్ అధిపతి మాట్లాడుతూ మారుతున్న కాలంలో ఎంపిక ప్రక్రియలలో దశలను విద్యార్థులకు వివరించారు. ఎస్బిఐ బ్యాంకింగ్ చైర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్ ఆచార్య ఆకుల రవి అధ్యక్షత వహించగా, డా శ్రీదేవి కన్వీనర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చైర్ సభ్యులు ఆచార్య బి సరిత, ఆచార్య అంజిరెడ్డి డా మిర్యాల రమేష్, కామర్స్,ఎంబీఏ మరియు ఎకనామిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా దొంగ అరెస్టు



- డీజే సౌండ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ పరికరాలు దొంగతనం చేస్తున్న నలుగురు నిందితులు,
- ఒకరు అరెస్ట్, ముగ్గురు నిందితుల పరారీ
- నిందితులపై 11 దొంగతనాల కేసులు
- రూ.25 లక్షల విలువగల పరికరాలు సీజ్
- కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు
- సూర్యాపేట డీఎస్పీ రవి

నవతెలంగాణ-సూర్యాపేట

డీజే సౌండ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ పరికరాలను దొంగతనం చేస్తున్న అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్ చేసి 25 లక్షల పై విలువగల పరికరాలు స్వాదినం చేసుకున్న సంఘటన జిల్లాకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది.కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రవి వెల్లడించారు.అంతర్ జిల్లా దొంగ అయిన ల్గొండ జిల్లా అడివిదేవులపల్లి మండలానికి చెందిన కుర్రతుల్యా హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవిస్తూన్నాడు. వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో కోదాడకు చెందిన తన స్నేహితులైన బాలక్రిష్ణ, సిద్ధు, గురుచరణ్, గురులతో కలిసి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి పూట ఫంక్షన్ హాల్‌లలో, డీజే షాప్ ల ముందు ఉంచిన డీజే సౌండ్ సిస్టమ్ లను దొంగిలించడం ప్రాంభించారు. వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసున్నారు. ఇందులో భాగంగా పథకం వేసుకొని దిల్‌షుక్ నగర్‌లో గల లాంగ్ డ్రైవ్ కార్స్‌లలో కార్ లను కిరాయికి తీసుకోని అక్కడి నుండి బయలుదేరిన వారు గత సంవత్సరం నవంబర్ నెల నుండి మాచర్ల, సూర్యాపేట, కోదాడ, చిలుకూరు, చివ్వెంల ఏరియాలలో రాత్రి పూట సంచరించే వారు.ఈ క్రమంలో రాత్రి పూట ఫంక్షన్ హాల్‌లలో, డీజేషాప్‌ల ముందు ప్రోగ్రామ్ చేసి వచ్చాక పార్కింగ్ చేసిన వాహనాలలో నుండి ఆంప్లిఫయర్లు, మిక్సర్లు, క్రాస్ ఓవర్స్ లను దొంగిలించే వారు. వాటిని ఒక దగ్గర దాచి పెట్టి వీలు కుదిరినప్పుడు వేరే ప్రాంతాలకి తీసుకోని వెళ్ళి అమ్ముదామని భావించారు. ఈ సందర్భంగా వాహనాన్ని కిరాయికి తీసుకోని వాటిలో దొంగిలించిన డీజే సౌండ్ సిస్టమ్ వస్తువులను తరలిస్తుండగా జనగాం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా గూడ్స్ వాహనం కనిపించడంతో ఆపి చెక్ చేశారు. అందులో గల కుర్ర తుల్యా అనే వ్యక్తిని విచారించగా దొంగిలించిన వస్తువులు అని ఒప్పుకున్నాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా కోదాడ కు చెందిన దరావత్ బాలకృష్ణ, బర్మావత్ గురు చరణ్, నల్గొండ జిల్లా కు చెందిన రమావత్ వంశీ లతో కలిసి దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నాడని డిఎస్పీ రవి పేర్కొన్నారు.మాచర్ల, సూర్యాపేట, కోదాడ, చిలుకూరు, చివ్వెంల లలో చేసిన దొంగతనాలు చేసినట్లుగా తుల్యా ఒప్పుకోగా పంచనామా జరిపి రిమాండ్ కు పంపడం జరిగిందని ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు.నిందితుల నుండి 25 లక్షల విలువగల సౌండ్ సిస్టమ్స్ కు సంభందించిన ఎలక్ట్రానిక్ పరికరాలు 27- ఆంప్లిఫయర్లు, 7 - క్రాస్ ఓవర్స్, 6-మిక్సర్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. నిందితుడు కుర్ర తుల్యా పై గతంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో బైక్ దొంగతనం కేసు నమోదై ఉన్నదన్నారు. అదేవిధంగా బాలకృష్ణ, గురు చరణ లపై గతంలో కోదాడ టౌన్ పి. యస్ లో గంజాయి కేసు లో ముద్దాయిలుగా గత నేర చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు.జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కేసు లో బాగా పని చేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్,యస్సై లు యస్.కె. యాకూబ్, పి. లోకేష్, బాలక్రిష్ణ, క్రైమ్ సిబ్బంది కరుణాకర్, కృష్ణ, సైదులు, ఆనంద్,మధు ,ఐ.టి సెల్ సుధాకర్, రవిలను ఎస్పీ రాహుల్ హెగ్డే అభినందించినట్లు డిఎస్పీ పేర్కొన్నారు.ఈ కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్పీ రివార్డ్స్ ప్రకటించారు.



ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

డిండిఎత్తిపోతల పథకంలో భాగంగా నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపం చాయతీ పరిధిలో నిర్మిస్తున్న కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు నిర్మాణ పనులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులు ఎంత శాతం పూర్తి అయ్యాయని, నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో ప్రాజెక్టు పనులను పూర్తి చేసి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గంలోని మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందే విధంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంకా ఏమైనా రావలసిన ప్యాకేజీ ఉంటే కచ్చితంగా ఇప్పిస్తానని ఎవరు కూడా ప్రాజెక్టు పనులను అడ్డుకోవద్దని కోరారు. కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, స్వాములవారి లింగోటం తాజా మాజీ సర్పంచ్‌అంగిరేకుల పాండు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, కత్తి రవీందర్ రెడ్డి, మెగావత్ రవి నాయక్, దండిగ నరసింహ, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, పానగంటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఈ సేవా కేంద్రాలు ప్రారంభం

- హైకోర్టు ప్రధానన్యాయమూర్తి అలోక్‌ఆరాధే

సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సేవ కేంద్రం, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ప్రాంభించారు.శనివారం స్థానిక జిల్లా కోర్టులో ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన వాటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్, సబ్ జడ్జి జి శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జె ప్రశాంతి లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు టి వినోద్ కుమార్, కెలక్ష్మణ్, బి.విజయసేన్‌రెడ్డి, పుల్ల కార్తీక్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్, జనరల్ సెక్రెటరీ పోలెబోయిన నర్సయ్యయాదవ్, డీఎస్పీ జి రవి, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో 'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ రూరల్:మండల పరిధిలోని కొయ్యలగూడెం ప్రగతి ఉన్నత



పాఠశాల విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షకు 70 మంది హాజరు కాగా 22 మంది గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపల్ ఎస్.డీ.సయ్యద్ వైస్ ప్రిన్సిపల్ షబ్బీర్ శనివారం తెలిపారు.లెవెల్-2 పరీక్షకు 11 మంది ఎంపికయ్యారు. పాఠశాల ఆవరణలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సయ్యద్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ విద్యార్థుల తార్కిక శక్తిని, సృజనాత్మకతను సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కమ్యూనికేషన్ నైపుణ్యాలతో తెలియపరచటం జరుగుతుందని తెలిపారు.పోటీ పరీక్షలు రాయడం ద్వారా పిల్లల్లో మేధస్సు పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్ర ఆవిష్కరణలలో రసాయన శాస్త్రం పాత్ర కీలకం



- ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చరిత్ర ఆవిష్కరణలో రసాయన శాస్త్రం పాత్ర కీలకమైందని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం విభాగం, మరియు ఎం ఎస్ ఎన్ ఫార్మసిటికల్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఒక్కరోజు జాతీయ స్థాయి " రసాయన శాస్త్రంలో నవీన రీతులు సవాళ్లు " అనే అంశంపై జరిగిన ఒక్కరోజు జాతీయ కాన్ఫరెన్సు, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మానవాళి ఎదుర్కొన్న అనేక సవాళ్లను నూతన ఆవిష్కరణలతో ఉనికిని జీవనాన్ని ఫలవంతం చేయడంలో సైన్స్ పాత్ర కీలకం అన్నారు. అనేక పారిశ్రామిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో రసాయన శాస్త్రం యొక్క పాత్ర అనన్య సామాన్యం అని కీర్తించారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనల్లో ముందుండి మానవ మనుగడకు ప్రకృతి పరిరక్షణకు ఉపయుక్తమైన కొత్త బాటలు వేయాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉస్మానియా విశ్రాంత ఆచార్యులు ఆచార్య విట్టల్ " డిఫెక్ట్ పైరోక్లోర్స్ " అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఐఐసిటి ప్రధాన శాస్త్రవేత్త డా రాజిరెడ్డి ఆరోగ్య రంగంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ యొక్క పాత్రను వివరించారు. సమాజం ఎదుర్కొన్న అనేక సవాళ్లను హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా రంగంలో జరిగిన విశేషమైన పరిశోధనల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. కోవిడ్ సమయంలో వివిధ ఫార్మా కంపెనీలతో జరిగిన పరిశోధనలను వాటి ఫలాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం తెలంగాణ విశ్వవిద్యాలయ ఫార్మసిటికల్ కెమిస్ట్రీ ఆచార్యులు ఆచార్య చంద్రశేఖర్ గ్రీన్ కెమిస్ట్రీ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎన్ పీఠం చైర్ పర్సన్ ఆచార్య వసంత పరిశోధనలకు మరియు రసాయన శాస్త్ర అభివృద్ధికి సహాయకారిగా నిలిచిన ఎం.ఎస్.ఎన్ లాబరేటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్సాగర్, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా రూప, ఆచార్య అన్నపూర్ణ, డా కళ్యాణి, డా జ్యోతి, డా ప్రశాంతి, డా దోమల రమేష్, రవీందర్‌రెడ్డి, అమరేందర్, డా.శంకరాచారి, డా.శ్రీధర్, డా.తిరుపతయ్య, అభిలాష, అనిత, భువన, సఫియా లలిత, అనిత తదితర అధ్యాపకులు సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనజాతిని కించపరిచేలా ఎమ్మెల్యే వ్యవహారం

- బంజారా సేవా సంఘం నాయకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



సంతుసేవాలాల్ జయంతి వేడుకల్లో గిరిజన జాతిని కించపరిచే విధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వ్యవహారం ఉందని బంజారా సేవాసంఘం నాయకులు చిట్టిబాబు నాయక్, రవినాయక్, హతిరామ్ నాయకులు ఆరోపించారు. శనివారం సాయంత్రం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అహంకారంగా ఏకపక్షంగా జరిపారని విమర్శించారు. గిరిజన ప్రజాప్రతితులను ఆహ్వానించకుండా అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన జాతి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం కాకుండా సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించకుండా క్యాంపు కార్యాలయంలో ఉంచి పూజలు చేయడం సరైందికదన్నారు. ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు శ్రీను నాయక్, వీరా నాయక్, సురేష్ నాయక్, సచిన్, రాంసింగ్ నాయక్, సైదా నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకొని ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రుణమాఫీ పేరిట కాలయాపన సరికాదన్నారు. ఇప్పటి వరకు రుణమాఫీపై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు రుణాలు చెల్లించాలని రైతులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఒక పక్క వర్షాలు లేక పంటలు పండక వేలాది రూపాయలు పెట్టి సాగు చేస్తున్న పంటలు కూడా నీరు లేక ఎండిపోతున్న తరుణంలో బ్యాంక్ అధికారులు వచ్చి రుణాలు చెల్లించాలని నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గ్రామాలలో రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బ్యాంక్ అధికారులు రైతులను ఒత్తిడి చేయడం చూస్తుంటే దూడను పాలు తాగమని బర్రెను తన్నమని చెప్పినట్లుగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని బ్యాంక్ అధికారులను కట్టడి చేస్తూ రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య కుంచెం శేఖర్ కోదండ చరణ్ రాజు ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకొని ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రుణమాఫీ పేరిట కాలయాపన సరైంది కాదన్నారు. ఇంతవరకు రుణమాఫీపై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు గ్రామాలలో రైతులను రుణాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఒక పక్క వర్షాలు లేక, పంటలు పండక, వేలాది రూపాయలు పెట్టి సాగు చేస్తున్న పంటలు కూడా నీరు లేక ఎండిపోతున్న తరుణంలో బ్యాంక్ అధికారులు వచ్చి రుణాలు చెల్లించాలని నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.గ్రామాలలో రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని, సహకార సంఘాలలో రైతులు తీసుకున్న అప్పులు చెల్లించాలని. వడ్డీలు వసూలు చేసి సిబ్బంది జీతాలు తీసుకోవాలని జిల్లా బ్యాంక్ ఉన్నతఅధికారులు ఒత్తిడి చేయడంతో మండలో కిందిస్థాయి సిబ్బంది గ్రామాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. బ్యాంక్ అధికారుల ఒత్తిడీలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని, లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి నరసింహ, పోచమ్మ, నాగమణి, పోశయ్య, నరసమ్మ గోపి, లక్ష్మి, వెంకటేష్ పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- జిల్లాలో 95 పోలింగ్‌కేంద్రాలు
- 47711 పురుష, 26872 మహిళా ఓటర్లు
- నేటి నుండి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ప్రచురించినట్లు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలు, అన్ని తహసిల్దార్ కార్యాలయాలతో పాటు, 600 పోలింగ్ కేంద్రాలలో ప్రచురించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఈనెల 24 నుండి మార్చి 14 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, జాబితా పై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వారి అభ్యంతరాలను తెలియపరచవచ్చని ఆమె తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 506 నుండి 600 వరకు మొత్తం 95 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అందులో 47711 మంది పురుష ఓటర్లు, 26872 మహిళా ఓటర్లు, ఒక ట్రాంజెండర్ ఓటరు ఉన్నారు.